క్లుప్తంగా

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 10, 11తేదీలలో భువనగిరిలో నిర్వహించనున్న ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆవాజ్ ఆహ్వాన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.పాషభాయ్, జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఇక్బాల్ అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎండీ.గౌస్, ఖమ్రుద్దీన్‌ఖాజీ, లతీఫ్, నసీర్, అఫ్రోజ్, హమీద్, షరీఫ్, జమీర్, జానీ, ఖలీల్ పాల్గొన్నారు.

బీరు సీసాలో నాచు

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులో గురువారం కొందరు యువకులు బీరు కొనుగోలు చేయగా అందులో నాచు వచ్చింది. అడ్డగూడూరు చౌల్లరామరం గ్రామానికి చెందిన యువకులు మండల కేంద్రంలోని బీఎల్ఎన్ఎస్ వైన్ షాపులో కింగ్‌ఫిషర్ లైట్ బీర్లు కొనుగోలు చేసి తాగుతుండగా.. బీరు సీసా లోపల నాచు రావడంతో గమనించి వైన్స్ నిర్వాహకులను నిలదీశారు. తాము బీరు తయారు చేయలేదని వైన్స్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, ఇదే విషయమై ఎక్సైజ్ సీఐకి ఫోన్ చేస్తే స్పందించలేదని యువకులు ఆరోపించారు.

యువకుడిపై దాడి.. కేసు నమోదు

బొమ్మలరామారం: యువకుడితో పాటు అతడి తల్లిపై దాడి చేసిన వారిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన మైలారం గణేష్‌కు ఇన్‌స్టాగామ్‌లో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని బాలాజీనగర్‌కు చెందిన బాలిక పరిచయం అయ్యింది. 2023 నవంబర్ నెలలో సదరు బాలిక మైలారం గణేష్ ఇంటికి వచ్చింది. దీంతో బాలిక తల్లిదండ్రులు మైలారం గణేష్‌పై తమ కూతురును కిడ్నాప్ చేసినట్లు మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గణేష్ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా జైలుకు పంపారు. ఈ నెల 6వ తేదీన సదరు బాలిక మళ్లీ గణేష్ ఇంటికి రాగా.. ఇంటికి వెళ్లాలని గణేష్‌తో పాటు అతడి తల్లి వీరమ్మ ఆమెకు నచ్చజెప్పారు. అయినప్పటికీ ఆమె వినకుండా తనకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, తాను ఇక్కడే ఉంటానని చెప్పింది. అదేరోజు అర్ధరాత్రి బాలిక తండ్రి నర్సింహతో పాటు మరో ఆరుగురు వ్యక్తులు గణేష్ ఇంటికి వచ్చి కర్రలతో అతడితో పాటు అతడి తల్లి వీరమ్మపై దాడికి పాల్పడ్డారు. అనంతరం కారులో గణేష్‌ను బలవంతంగా ఎక్కించుకొని జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు వద్దకు తీసుకెళ్లి దాడికి పాల్పడ్డారు. గణేష్ బుధవారం బొమ్మలరామారారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బొమ్మలరామారం ఎస్ఐ బదిలీ

బొమ్మలరామారం : బొమ్మలరామారం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాఘవేందర్ గౌడ్ గురువారం మల్టీజోన్‌కు బదిలీ అయ్యారు. భువనగిరి టౌన్ ఎస్ఐ లక్ష్మీనారయణ బొమ్మలరామారం ఇన్‌చార్జ్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో మదర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో చేపట్టిన రైతుల ఉత్పత్తిదారుల సమైక్య భవన నిర్మాణ పనులకు గురువారం సొసైటీ వ్యవస్థాపకుడు జులియన్ పోలిశెట్టి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య చైర్మన్ పల్లె పుష్ప రెడ్డి, సెక్రెటరీ జక్కిడి మెఘారెడ్డి గుత్తా శేఖర్‌రెడ్డి, బిక్షపతి, సతీష్‌కుమార్, స్వామి, జగన్‌రెడ్డి, చంద్రశేఖర్, శంకరయ్య పాల్గొన్నారు.

మూలమలుపుల వద్ద ప్రమాదాలకు చెక్

– వివిధ గ్రామాల్లో 24 మిర్రర్లు ఏర్పాటు



మూలమలుపు వద్ద ఏర్పాటు చేసిన మిర్రర్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పలు గ్రామాల పరిధిలో మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా గుడిగుట్ట సత్యనారాయణస్వామి దేవాలయం ఆధ్వర్యంలో మిర్రర్లు ఏర్పాటు చేశారు. ఈ మిర్రర్లలో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. రూ.2లక్షలతో పూణె నుంచి 24 మిర్రర్‌లను తెప్పించి పుట్టపాక, సంస్థాన్ నారాయణపురం, మహ్మదాబాద్, గుడిమల్కాపురం గ్రామాల పరిధిలో మూలమలుపుల వద్ద ఏ ర్పాటు చేశారు. మిర్రర్ల ఏర్పాటుతో వాహనదా రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మిర్రర్‌లను ప్రతి మూలమలుపు వద్ద ఏ ర్పా టు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా విద్యనందించాలి

బొమ్మలరామారం : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందించాలని డీఈఓ ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఫక్కీరు గూడెం, మైలారం, మేడిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● నిరుపయోగంగా పాఠశాల భవనం



లక్ష్మాపురంలో ఆర్ఎంఎస్ఏ నిధులతో నిర్మించిన పాఠశాల భవనం

రామన్నపేట : రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో 2012–13వ సంవత్సరంలో రూ.30లక్షల ఆర్ఎంఎస్ఏ నిధులతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం నిరుపయోగంగా ఉంది. భవన నిర్మాణానికి దాత గుమ్మి రాంరెడ్డి పాఠశాల నిర్మాణానికి భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి అప్పగించారు. పాఠశాల భవనం నిర్మించిన కొంతకాలానికి విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పదికి పడిపోయింది. 8, 10 తరగతుల్లో విద్యార్థులే లేరు. దీంతో పాత గదుల్లోనే తరగతులను నిర్వహిస్తున్నారు. ఒక గదిలో పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌ను నిర్వహిస్తుండగా ఇతర గదుల్లో ప్రస్తుతం వలసకూలీలు ఉంటున్నారు. మిగిలిన రోజుల్లో ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయి.

● దారి ఇలా.. ప్రయాణించేదెలా..?



బురదమయంగా మారిన జూలూరు-కప్రాయిపల్లి రోడ్డు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు నుంచి కప్రాయిపల్లికి వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ఈ గ్రా మాల మధ్య పంట పొలాల నుంచి వచ్చే నీరు, వరద వల్ల రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. బురదలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భూదాన్‌పోచంపల్లి : వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు



ఆత్మకూరు(ఎం) : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

భువనగిరి రూరల్ : పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి, శంకర్, ఎల్లేశ్, కోటేష్, ఐలయ్య, యాదగిరి, పద్మారావు, శ్రీను, మహేందర్, బుజ్జమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ తుర్కపెల్లి సురేందర్ అన్నారు. గురువారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఎడవెల్లి ఎల్లమయ్య, సాలయ్య సంతోష,రాములు, నరసింహ, రామస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం,యాదగిరి లక్ష్మీపతి, మైసయ్య, ఎల్లయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఆత్మకూరు(ఎం): పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు ఒక రోజు సమ్మె నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో ఎంపీఓ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్మికులకు మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్ రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి , గ్రామ పంచాయతీ కార్మికులు కూరెల్ల కిష్టయ్య, నోముల స్వామి, ఇంద్రవెల్లి జ్ఞానేశ్వర్, కూరెల్ల సైదులు, కవిత, రమేష్ పాల్గొన్నారు.

గుండాల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పి.సత్యనారాయణ, పరుశరాములు, సోమయ్య, ప్రభాకర్, ఇందిర, వెంకటమ్మ, లక్ష్మి, శ్రీను, యాదయ్య, వెంకటేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె నిర్వహించారు. నిర్వహించారు. ఎంపీడీఓ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, చాంద్ పాష, బాబు, ఉపేందర్, గంగయ్య, నర్సింహ, స్వామి, జయమ్మ, శారద, సలీం పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

రామన్నపేట : గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధనకోసం గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా చేశారు. అనంతరం సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, నకిరేకంటి రాము, ముత్యాల సాయిలు, దండిగ సైదులు, గాదె ఎల్లయ్య, ఉప్పునూతల నర్సింహ, జినుక లక్ష్మమ్మ, భాగ్య, బూడిద కళమ్మ, రేణుక, చందన, మంగమ్మ, వసంత, జయమ్మ, మహేష్, రామచందర్‌రావు పాల్గొన్నారు.

మోటకొండూర్: పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి ఆంజనేయులు, గోసంగి పరమేష్, బోగారం వీరస్వామి, ఆడెపు ఇస్తారి, కందుల సుదర్శన్, వేముల విఠల్, మారబోయిన అశోక్, పెద్దులు, మదార్, మణెమ్మ, కవిత పాల్గొన్నారు.

నిత్యకల్యాణం.. జోడు సేవోత్సవం



ఆలయంలో వెండి జోడు సేవోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గురువారం ఆధ్యాత్మిక పర్వాల్లో భాగంగా స్వామివారి నిత్య తిరుకల్యాణం పాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా నిర్వహించారు. స్వామి, అమ్మవారిని పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి కల్యాణోత్సవం జరిపించారు. అదే విధంగా స్వామి, అమ్మవారి జోడు సేవోత్సవం నేత్రపర్వంగా చేపట్టారు. వీటితో పాటు వేకువజామున సుప్రభాత సేవ, నిజాభిషేకం, తులసీ దళాలతో అర్చన, గజవాహన సేవ, బ్రహ్మోత్సవం తదితర కైంకర్యాలు గావించారు.

ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో సూర్యనారాయణరెడ్డి

భువనగిరి: కాంబోడియా దేశంలోని అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ ఫోన్ పెనమాలో నందు ఫ్రీమాక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎవల్యూషన్, ఇంటర్ ప్లే అండ్ ఇంటిగ్రేషన్ అనే అంశాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీంతో నిర్వాహకులు ఆయనకు ఉత్తమ ప్రజెంటేషన్ సర్టిఫికెట్ అందజేశారు. తనకు ఉత్తమ ప్రజెంటేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందని సూర్యనారాయణరెడ్డి చెప్పారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

భువనగిరి : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్సై లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ సాయిరాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు – మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వనం రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు, శివాని, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలు

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు క్విజ్ పోటీలు, బెస్ట్ ఫీడింగ్ వీక్‌పై రోల్ ప్లే, బ్రెస్ట్ ఫీడింగ్ కౌన్సిలింగ్ వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, డీన్ రాహుల్‌నారంగ్, అభిషేక్ ఆరోరా, డిప్యూటీ డైరెక్టర్ బీపీన్ వర్గీస్ పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యతను కాపాడాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం



ఇస్కిళ్లలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మొక్కలను పెంచి వాతావరణ సమతుల్యతను కాపాడాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం ఇస్కిళ్ల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ఎంపీఓ అంజిరెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఏపీఓ వెంకన్న, ఏపీఎం రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వేణు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృధ్వీరాజ్,ఎండీ జమీరొద్దిన్, అయిలయ్య, బందెల నర్సింహ, పైళ్ల వెంకట్‌రెడ్డి, పి.రవిశంకరాచారి, నూతి రమేష్, ఎస్కే చాంద్‌పాష పాల్గొన్నారు.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం ఇంద్రపాలనగరంలో ముత్యాలమ్మతల్లి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి, మాజీసర్పంచ్ పూస బాలనర్సింహ పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి



భువనగిరి టౌన్ : బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి బాధకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి ఆ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, సీపీఎం నాయకులు బందెల ఎల్లయ్య , వనం రాజు,బోడ భాగ్య, చింతల శివ, ఈర్ల రాహుల్, రాంబాబు, భవాని శంకర్ పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నాయకుడు బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

రామన్నపేట : పశ్చిమబెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సంతాపంగా గురువారం మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కందుల హన్మంత్, ఉపేందర్, గొరిగె సోములు, బోయిని మల్లేశం, ఇస్తారి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సురమాంభ సమేత శ్రీ కంఠ మహేశ్వరస్వామి, రేణుకా ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సుర్వి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, రామచంద్రం, బొడిగె మల్లయ్య, శివ, మల్లేశ్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధ్వజ స్తంభ దాత లింగాల గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ వరలక్ష్మి, రొండ్ల సునిల్‌రెడ్డి, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, నర్సింహ, నూనెముంతల భిక్షం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



బోనాలు ఎత్తుకుని వెళ్తున్న మహిళలు

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గురువారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట (తుర్కపల్లి): తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో గురువారం మహిళలు పోశమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

కొనసాగుతున్న ‘స్వచ్ఛదనం - పచ్చదనం’



భువనగిరి టౌన్: మురుగు కాలువల్లో ఆయిల్‌బాల్స్ వేయిస్తున్న మున్సిపల్ చైర్మన్



యాదగిరిగుట్ట రూరల్ : మొక్క నాటుతున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు పచ్చర్ల హేమలత జగన్, గోమారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చౌటుప్పల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లింగోజిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలోని చెత్తను తొలగించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతోపాటు మండలంలోని వర్కట్‌పల్లి, గొల్నేపల్లి, అరూరు, మొగిలిపాక, రెడ్లరేపాక, ఏదుళ్లగూడెం, దాసిరెడ్డిగూడెం, సుంకిశాల, చిత్తాపురం, సంగెం, దుప్పెల్లి, లింగరాజుపల్లి, జాలుకాల్వ, మందాపురం తదితర గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రభుత్వం పతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం గురువారం కొనసాగింది. మండలంలోని అరెగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్ మొక్కలు నాటారు. సికింద్రనగర్ గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశాల పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మోత్కూర్ : పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరమవుతాయని మండల ప్రత్యేక అధికారి పి. యాదయ్య అన్నారు. మండలంలోని అనాజీపూర్ లో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, ఎంపీఓ రావూఫ్ అలీ , జోత్స్న, నవీన్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలో గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు మురుగు కాలువల్లో ఆయిల్స్ బాల్స్ వేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, వెంకన్న, శ్రీను, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, సానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, నరసింహ చారి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. గురువారం మండలంలోని అజీంపేట, డి.రేపాక గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నీటి నిలువ గుంతలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలవ్యాప్తంగా గురువారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించి పిల్లలకు మందులు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు హేమంత్ కుమార్ అమరావతి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

భువనగిరి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓంకార్ అశ్రమంలో మాతాజీ ప్రనవమాయి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయధశరథ, కౌన్సిలర్ జనగాం కవితా నర్సింహ్మాచారి,మంజుల, బాలనర్సింహ్మా,జైపాల్‌రెడ్డి, స్వరాజ్యం,బిక్షపతి, యాదగిరి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛదనం–పచ్చదనం’ పకడ్బందీగా నిర్వహించాలి

యాదగిరిగుట్ట రూరల్ : ‘స్వచ్ఛదనం–పచ్చదనం’ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ శోభరాణి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి మండలంలో మొక్కలు నాటే పక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ప్రణాళికలు రూపొందించుకుని ప్రజల్లో స్వచ్ఛత, పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఆమె వెంట ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీం,ఈసీ నారాయణ ఉన్నారు.

రామన్నపేట : విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ అన్నారు. గురువారం కళాశాల ఆవరణలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్లు వి.నర్సింహరావు, డి.అశోక్‌కుమార్ అధ్యాపకులు ఎం.వెంకట్‌రెడ్డి, జానయ్య, శ్రీకాంత్, కిరణ్, నగేష్, ఉపేందర్, నిర్మల, కవిత పాల్గొన్నారు.

నవాబ్‌పేట రిజర్వాయర్‌ను నింపాలని వినతి

గుండాల : గోదావరి జలాలతో నవాబ్‌పేట రిజర్వాయర్ నింపి మండలానికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ జలకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాపపక్ష నాయకులు మాట్లాడుతూ గుండాల మండలంలో భారీ వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండకపోవడంతో రైతులు వ్యవసాయాన్ని సాగు చేయాలేకపోతున్నారన్నారు. తక్షణమే గుండాల మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనంతుల రామచంద్రు, మద్యపురం రాజు. పి.సత్యనారాయణ, ఖలీల్, స్వామి, యాదయ్య, నర్సింహ, సాయిలు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

రామన్నపేట : జనగామా జిల్లాలో న్యాయవాదులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్ డిమాండ్ చేశారు. న్యాయవాద దంపతులపై దాడికి నిరసనగా గురువారం రామన్నపేటలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కేమ రామదాసు, గాలి లింగయ్య, సత్తయ్య, శ్రవన్‌కుమార్, మామిడి వెంకట్‌రెడ్డి, పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్, యాదాసు యాదయ్య, దినేష్, కుమార్, స్వామి, రమేష్ పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరి : ధర్మ సమాజ్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని గురువారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్‌యూ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. డీఎస్‌యూ జిల్లా కన్వీనర్‌గా సాయి కుమార్, కోకన్వీనర్లుగా వెలువర్తి రాంబాబు, పిట్ట నవీన్, బర్ల దిలీప్, ట్రెజరర్‌గా భాను, జిల్లా కమిటి సభ్యులుగా పల్లెర్ల నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్ మహారాజ్, తలారి లింగయ్య, శ్రీకాంత్ మహారాజ్, నరేందర్, స్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.